




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
మే 26, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఎండల తీవ్రతకు 49మంది బలి

**రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ మృతులు పెరుగుతున్నాయ్**

**రైతులు, కూలీలు, వృద్ధులు ఎండల బారిన**

**కొనుగోలు కేంద్రంలో రైతు కుప్పకూలి మృతి**

**విధుల్లోనే ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ కండక్టర్**

**నాలుగేళ్ల బాలుడు సహా పలువురి మృతి**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతుండటంతో వడదెబ్బ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సోమవారం ఒక్కరోజే తెలంగాణ వ్యాప్తంగా 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వృద్ధులు, రైతులు, కూలీలు, కార్మికులు, చిన్నారులు ఎండల దెబ్బకు బలయ్యారు. పలుచోట్ల పనుల నిమిత్తం బయటకు వెళ్లినవారు తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. వరంగల్ జిల్లాలో పలువురు వడదెబ్బతో మృతిచెందారు. బుధరావుపేట, ధర్మారం, దమ్మన్నపేట, ఖిలా వరంగల్, మొండ్రాయి, పుల్లయబోడు, సర్వాపురం ప్రాంతాల్లో వృద్ధులు, కూలీలు, రైతులు ప్రాణాలు కోల్పోయారు. భూపాలపల్లి జిల్లాలో గొర్రెల కాపరి,

(మిగతా 2వ పేజీలో)

# ధాన్యం కొనుగోళ్లపై భాజపా ఆందోళన

**రైతులకు మద్దతు ధర అందడం లేదని ఆరోపణ**

**'రైతు గోస-భాజపా భరోసా' బస్సుయాత్ర ప్రారంభం**

**చివరి గింజ కొనేవరకు పోరాటం చేస్తామన్న నేతలు**

**కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందుల పరిశీలన**

**ప్రభుత్వ తీరుపై భాజపా నేతల మండిపాటు**



పరిగి, గజ్వేల్ : రాష్ట్రంలో రైతులకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధర పూర్తిగా అందకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. ధాన్యం, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు 'రైతు గోస-భాజపా భరోసా' పేరుతో బస్సుయాత్ర ప్రారంభించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల నుంచి ప్రారంభమైన యాత్ర సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా భాజపా నేతలు పలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ధాన్యం నిల్వలు, కొనుగోలు పరిస్థితులు, తరుగు సమస్యలు, రవాణా ఇబ్బందులపై ఆరా తీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. రామచందర్‌రావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వారాల తరబడి ఎదురుచూస్తున్నా సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు నష్టం జరుగుతోందని ఆరోపించారు. ధాన్యం తరుగు పేరిట బస్తాలకు కిలోల కొద్దీ కోతలు విధిస్తున్నారని భాజపా నేతలు పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భాజపా వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఇబ్బందులే ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయని విమర్శించారు. శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చెబుతున్న కొనుగోలు గణాంకాలు వాస్తవాలకు దూరమన్నారు. లక్ష్యానికి సరిపడా ధాన్యం కొనుగోలు కాలేదని ఆరోపించారు. భాజపా బస్సుయాత్ర ప్రారంభమైన తర్వాతే అధికారులు హడావుడిగా

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం

## కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

**హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం**

**ఘట్‌కేసర్‌లో వడగళ్ళ వర్షం**

**మార్కెట్ యార్డులు, ధాన్యం కేంద్రాల్లో తడిచిన ధాన్యం**

హైదరాబాద్ : హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. రాజధాని నగరంలోని వనస్థలిపురం, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట తదితర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. జనగామ జిల్లా నర్మెట్ట మండలంలో భారీగా వచ్చిన ఈదురుగాలులకు ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఘట్‌కేసర్‌లో వడగళ్ల వర్షం కురిసింది. మెదక్, సూర్యాపేట జిల్లాల్లోనూ వర్షం కురవడంతో ఎండల తీవ్రతకు ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. మెదక్ పట్టణంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మెదక్ సహా పలు ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు, ధాన్యం సేకరణ కేంద్రాల్లో బస్తాలు తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## అధికారంలోకి వస్తే నిరంతర తాగునీరు

**హైదరాబాద్‌లో 24 గంటల నీటి సరఫరా హామీ**

**పేదల ఇళ్ల కూల్చివేతపై కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు**

**'సర్' ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని పిలుపు**

**ప్రజా సమస్యలపై పనిచేసిన వారికే టికెట్లు**

**పేదలకు గౌరవప్రద జీవితం కూడా లేకుండా పోయిందన్న ఆవేదన**

హైదరాబాద్: రాష్ట్రంలో మళ్లీ భారాస అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్‌లో 24 గంటల తాగునీటి సరఫరా అమలు చేస్తామని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. గతంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించినట్లే ఇప్పుడు తాగునీటి రంగంలో కూడా అదే విధానాన్ని తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా హైదరాబాద్‌లో ప్రారంభించి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని వెల్లడించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. భారాస హయాంలో పేదలకు ఇళ్ల క్రమబద్ధీకరణ చేపట్టి

(మిగతా 2వ పేజీలో)

## మహిళాశక్తితో

# కొత్త ఆర్థిక వ్యవస్థ

**నియోజకవర్గానికి ఒక మహిళా సూపర్ బజార్**

**స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వ భూముల కేటాయింపు**

**రైస్‌మిల్లులు, గోదాములు మహిళల ఆధ్వర్యంలోనే**

**సున్నా వడ్డీ రుణాలతో భారీ వ్యాపారాలకు ప్రోత్సాహం**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం**

**మహిళల అండతోనే మళ్లీ అధికారంలోకి వస్తామన్న సీఎం**



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయిలో మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తొలి దశలో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 సూపర్ బజార్లకు స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. మహిళా సంఘాలే రైస్‌మిల్లులు, గోదాములు, లాజిస్టిక్స్ కేంద్రాలు నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మహిళా సంఘాల భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మహిళలకు కేవలం సంక్షేమ పథకాలే కాకుండా శాశ్వత ఆదాయ వనరులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా సంఘాలు చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పెద్ద స్థాయి ఆర్థిక కార్యకలాపాల్లోకి రావాలని సూచించారు. ఇందుకోసం అవసరమైతే 20 నుంచి 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను నామమాత్రపు లీజుపై కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, నిల్వ, మిల్లింగ్ వ్యవస్థలో

(మిగతా 2వ పేజీలో)



## ఘనంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

**తొలి విడతలో 66 మందికి అవార్డుల అందజేత**

**రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం**

**తెలుగు ప్రముఖులకు 'పద్మశ్రీ' గౌరవం**

**వివిధ రంగాల సేవలకు కేంద్రం గుర్తింపు**

దిల్లీ: దేశంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల తొలి విడత ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. గణతంత్ర మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మొత్తం 66 మంది అవార్డులు అందుకున్నారు. వీరిలో ఇద్దరికి పద్మవిభూషణ్, ఆరుగురికి పద్మభూషణ్, 58 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. భారత చలనచిత్ర రంగానికి చేసిన సేవలకు గాను మరణానంతరం ప్రకటించిన పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రముఖ నటుడు ధర్మేంద్ర తరఫున ఆయన సతీమణి హేమ మాలిని స్వీకరించారు. ప్రముఖ వయొలిన్ విద్వాంసురాలు ఎన్.రాజం కూడా పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డులు అందుకున్నవారిలో ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి భగత్‌సింగ్ కోశ్యారీ, శతావధాని ఆర్.గణేశ్, పారిశ్రామికవేత్త ఉదయ్ కోటక్, వైద్య నిపుణుడు కల్లిపట్టి రామస్వామి పళనిస్వామి

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ ఉద్యమ నాయకుడు- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాచకొండ రవన్నకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ.

**- జననేత కర్నే ప్రభాకర్ కు నీడల - తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు గులాబీ జెండా నీడన నడుస్తున్న నాయకుడు**

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- పలు పార్టీల నాయకులు- బంధుమిత్రులు**







రాచకొండ రవీంద్ర చారి (రవన్న) జన్మదినం పై వార్త మిర్రర్ స్పెషల్ స్టోరీ తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) ఆవిర్భావం నుంచి కర్నే ప్రభాకర్ ఆప్త మిత్రుడిగా వెన్నంటే ఉంటూ "నాటి తెలంగాణ ఉద్యమంలో తమ నాయకుని వెంట నడుస్తూ" తెలంగాణ ఉద్యమంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న యువ నాయకులు రాచకొండ రవీంద్ర చారి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత వారి అభిమాన నాయకుడికి "ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా అవకాశం రాగానే తన మునుగోడు, అనేక ప్రాంతాల ప్రజలకు, గ్రామాలకు, మున్సిపాలిటీలకు, పట్టణ కేంద్రాల్లో పార్టీలకు అతీతంగా కర్నే ప్రభాకర్ అందిస్తున్న "సంక్షేమ పథకాలు " "అభివృద్ధి" ఎల్ ఓ సి" లు "సీఎం రిలీఫ్ ఫండ్" లాంటి ఎన్నో కార్యక్రమాలలో తను కూడా భాగ్యస్వామ్యం అవుతూ గుర్తింపు పొందిన నాయకుడు రాచకొండ రవీంద్ర చారి.ఒకవైపు రాజకీయాల్లో తమ నాయకుని వెంట తిరుగుతూ విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు తెచ్చుకొని విశ్వకర్మ కులానికి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయించిన ఘనత, విశ్వకర్మ లకు సంక్షేమ పథకాలు అందిస్తూ ముందు నడుస్తున్న నాయకుడు రాచకొండ రవీంద్రాచారి

**సేవలో నిత్య కృషివలుడు... స్నేహంలో సౌమ్యమైన మనస్తత్వం. గల స్వభావం!**

రవన్న అంటే నేనున్నా అనే వ్యక్తిత్వం" సౌమ్యమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా అందరితోనూ ప్రేమగా స్నేహపూర్వకంగా నలుగురులో నడిచే వ్యక్తి రాచకొండ రవీంద్ర చారి ప్రశాంతతకు మారుపేరే రవన్న ఎలాంటి పరిస్థితుల్లోనూ తొందరపడకుండా ప్రశాంతంగా ఆలోచిస్తారు, ఇతరులను నొప్పించకుండా మృదువైన భాషను ఉపయోగిస్తారు. సహాయం చేయడానికి ఎప్పుడు వెనకాడని వ్యక్తి రాచకొండ రవీంద్ర చారి అని మిత్రులు నిత్యం కొనియాడుతారు రాచకొండ రవీంద్ర చారి (రవన్న) పుట్టినరోజు పురస్కరించుకొని మిత్రులు ,బంధువులు, పలు పార్టీల నాయకులు, సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ గ్రూపులో, ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం - కందడి మణిపాల్ రెడ్డి

**- తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**






వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

రైతు ఆరు గాలం రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతు కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు . సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం కందడి మణిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే నిలిగిపోతున్నాయి.ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తుందని రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు,రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారని అన్నారు . పేరుకే ప్రజాపాలన రాష్ట్రంలో రాజ్యమేలేది అవినీతి పాలన,దళారుల పాలన రాజ్యమేలుతుందని అన్నారు . రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు . ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి , మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,కొడే ఉపేందర్,కానుగంటి శ్రీనివాస్, వడ్డబోయిన బిక్షపతి,యాదగిరి,చంద్రయ్య, మల్లేష్,శ్రీధర్,బాలమ్మ, నర్సమ్మ,లక్ష్మి,చంద్రమ్మ, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది కాజా మొహిజుద్దీన్ హత్యకు నిరసనగా కోర్టు ఆవరణలో నిరసన

**- దోషులను కఠినంగా శిక్షించాలి- రామ్మోహన్ సాగర్**





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది కాజా మొహిజుద్దీన్ హత్యకు నిరసనగా అధ్యక్షులు పల్లె లింగం గౌడ్ గారి సారథ్యంలో హయత్ నగర్ కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. పెద్ద ఎత్తున కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ న్యాయవాది రామ్మోహన్ సాగర్ మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ వారు త్వరగా ఇన్వెస్టిగేషన్ చేసి హంతకులను శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అక్కనపల్లి వీరేశం కు మిత్రుల చిరు సన్మానం

**- పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన- బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ మిత్ర బృందం**



**వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో వనస్థలిపురం విజయ కీలాద్రి కార్యాలయంలో అక్కనపల్లి వీరేశం పెళ్లిరోజు సందర్భంగా మిత్రులు కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ, గురూజీ, వారాహి ఇన్ఫ్రా డెవలపర్ సిఎండి రమేష్ సాగర్, సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూదాం శేఖర్ సాగర్, సీనియర్ పాత్రికేయులు గొల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్, నేచర్ నివాస్ డెవలపర్స్ ఎంప్లాయ్ కల్లెట్ల నర్సింగ్ సాగర్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు**

# ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం: నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

కేవలం కొన్ని అంతర్జాతీయ కారణాల వల్ల కిట్ల సరఫరాలో సుమారు నెల రోజుల జాప్యం జరుగుతోందని తెలిపారు.ప్రభుత్వం నిజాయతీగా జాప్యం గురించి వెల్లడిస్తే, దానిని వక్రీకరించి అసలు కిట్లే ఇవ్వరంటూ వైసీపీ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమని విమర్శించారు.పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో యూనిఫాం క్లాత్, బూట్లు, బ్యాగుల సరఫరా ఆలస్యమవుతోందని విద్యాశాఖ అధికారులు తెలిపినట్లు లోకేష్ వివరించారు. అయితే, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కచ్చితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు.మిగిలిన వస్తువులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని లోకేష్ పేర్కొన్నారు.

# జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది: అంబటి రాంబాబు

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయిలో పెరిగిందని, దాని నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే భయం చంద్రబాబుకు పట్టుకుందని, అందుకే నిరంతరం వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబానికి పులివెందులలో ఎన్నడూ ఓడిపోయిన చరిత్ర లేదని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు నియంతలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, అధికారంలోకి వచ్చాక రూ.3.5 లక్షల కోట్లు అప్పు తెచ్చిన కూటమి ప్రభుత్వం ఆ నిధులతో రాష్ట్రానికి ఏం చేసిందని అంబటి ప్రశ్నించారు. వైసీపీని తిట్టడం తప్ప వీరికి పాలన చేతకావడం లేదన్నారు. రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధర లేదని... మొక్కజొన్న ధరలపై ప్రశ్నిస్తే గోడౌన్లపై దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యుద్ధాల నెపంతో పెరిగిన నిత్యావసరాల ధరలను తగ్గించి ప్రజలపై భారం పడకుండా చూసే కనీస ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయడం లేదని, చంద్రబాబు, లోకేష్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

# తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూలైన్లు బయటకు ఏకంగా బాట గంగమ్మ ఆలయం వరకు పొడిగించారు. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 30 గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు, వారాంతం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. రద్దీ తీవ్రతకు అనుగుణంగా టీటీడీ అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. టీటీడీ గణాంకాల ప్రకారం, నిన్న మే 23వ తేదీ శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 97,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 57,780 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజున శ్రీవారి హుండీకి రూ. 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

# జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు.భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన చంబనోళ్ల ముత్యంరెడ్డి (36)తో 13ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి పదేళ్లలోపు కూతురు, కుమారు డు ఉన్నాడు. మృతుడు ముత్యంరెడ్డి నారాయణఖేడ్ పట్టణంలో మోటారు వైండింగ్ మెకానిక్‌గా పనిచేస్తున్నా డు. కల్పన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేసి ఈ మధ్య కాలంలో ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా చేరింది. కాగా ఈ నెల 16వ తేదీ నుంచి ముత్యంరెడ్డి కనిపించకుండా పోయాడు. దీంతో తన భర్త కనిపించడం లేదని కుటుంబీకులతో కలిసి కల్పన నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 18న ఫిర్యాదు చేసింది.పోలీసులు ముత్యంరెడ్డి కోసం గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో కేసును సవాల్‌గా తీసుకున్నారు. భార్య కల్పన ఫోన్ కాల్స్‌పై నిఘాపెట్టగా 16న తన ప్రియుడైన మనూరు మండలం ఎల్గోయికి చెందిన గైని పండరి అలియాస్ చింటుతో చాలా సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు గుర్తించారు.

# మాస్టర్ జీ వంటి మహనీయుడిని ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకరం: పీవీ రమణ

## మాస్టర్ జీ డైమండ్ జూబ్లీ ఉత్సవాల సన్నాహక సమావేశంలో వ్యాఖ్యలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 25: ప్రముఖ ప్రజా గాయకుడు, రచయిత, కవి, సామాజిక చైతన్యకర్త మాస్టర్ జీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న డైమండ్ జూబ్లీ ఉత్సవాల సన్నాహక సమావేశం హైదరాబాద్ నగరంలోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ సామాజిక నాయకులు, రచయితలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జేబీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాస్టర్ జీ సామాజిక ఉద్యమాలకు, అంబేద్కర్ భావజాల ప్రచారానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు.అంబేద్కర్ తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాస్టర్ జీ తన జీవితాన్నే అంకితం చేశారని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన "అందుకో దండాలు బాబా అంబేద్కర్" గీతం కోట్లాది మందిలో సామాజిక చైతన్యాన్ని నింపిందని పేర్కొన్నారు. ఆయన రచించిన అనేక పాటలు, కవితలు, ప్రజా గేయాలు అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించాయని అన్నారు.మాస్టర్ జీ కేవలం ప్రజా గాయకుడు మాత్రమే కాకుండా గొప్ప రచయిత, కవి, దర్శకుడు, ఉద్యమకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని పీవీ రమణ పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే కాకుండా దేశవ్యాప్తంగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు.తన వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి సమాజం, రాష్ట్రం, దేశం కోసం నిరంతరం కృషి చేసిన మాస్టర్ జీ వంటి మహనీయుడిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు తగిన స్థాయిలో గౌరవించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మాస్టర్ జీకి ప్రభుత్వాలు వెంటనే ప్రతిభా పురస్కారాలు, గౌరవ సన్మానాలు, పరిశోధనాత్మక గుర్తింపులు, నివాస స్థలం, గృహ సౌకర్యం వంటి గౌరవాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన కళాకారులను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో భరత్ భూషణ్ ( ఐ ఆర్ టి ఎస్ రైల్వేస్), నారగోని, భీమ్ రావు, గొల్లపల్లి దయానంద్, నల్ల సూర్యప్రకాశ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పి. రవీంద్ర, ప్రముఖ న్యాయవాది సుదర్శన్, స్కైలాబ్ కుల వివక్ష పోరాట సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్నవారు మాస్టర్ జీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత ప్రతిభా పురస్కారాలు అందించి సముచిత గౌరవం కల్పించాలని ఏకగ్రీవంగా కోరారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో మహిళలకు రక్త పరీక్షలు వంటల పోటీలు





నేరేడు గోమ్ము మే 25 వార్త మిర్రర్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేరేడు గోమ్ము మండలం మోసం గడ్డ తండా లో అంగన్వాడి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు వంటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు జంక్ ఫుడ్ తినకూడదని పోషక ఆహారాలు కలిగిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదేవిధంగా కిశోర బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించి ఉచిత హెల్ప్ లైన్ గురించి తెలియజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ప్రతి ఒక్కరితో పోషక ఆహారం మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూపర్వైజర్ లు మేరీ,శోభ అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై ధర్నా చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25



రాయికల్ పట్టణంలోని రహదారిపై ధర్నా చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి.ల, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, నాయకులు న్యాయవాది తాటిపర్తి రాంచంద్ర రెడ్డి. ఈ సందర్బంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...వరి ధాన్యశీకు బదులు మొక్కజొన్న, పప్పు దినుసులు పండించాలని ప్రభుత్వం చెప్పింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఖరీఫ్ లో వరి సాగు చేసిన రైతు రబి లో మొక్కజొన్న వేశాడు. మొక్కజొన్న ప్రతి ఎకరానికి 40 క్వింటాళ్లు వస్తాయి. ప్రభుత్వం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్తున్నారు. అయితే 25 క్వింటాలు కొంటే మిగతా 15 క్వింటాలు ఎటు పోవాలి. 25 క్వింటాలకు మద్దతు ధర 2400 ఉంటే బయట 1600 నుండి 1800 ఇస్తున్నారు. అంటే 15 క్వింటాలకు క్వింటాల్కు 600 చొప్పున రైతులు నష్టపోతున్నారు. అంటే దాదాపుగా 9000 వరకు నష్టపోతున్నారు. రైతు భరోసా ఎలాగో ఇవ్వడం లేదు. కెసిఆర్ ఎకరానికి 10,000 రూపాయలు ఇచ్చారు. రేవంత్ రెడ్డి చెప్తే నమ్ముతారో నమ్మరో అని రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో వరి పంటతో పాటు ప్రతి పంటకు బోనసు ఇస్తామని చెప్పినారు. బోనస్ కూడా లేకుండా పోయింది. వరి ధాన్యంతో పాటు అన్ని రకాల పంటల కొనుగోలు విషయంలో కెసిఆర్ కే ఘనత దక్కుతుంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించి కొన్నాడు. ప్రభుత్వం మారగానే విధానం విధానాలు మాయమైపోతాయా? రాయికల్ మార్కెట్లో తూకం వేసిన మొక్కజొన్న 20 రోజులు అవుతుంది. రోహిణి కార్తె ఆరంభం నాటికి వరి మొక్కజొన్న కొనుగోలు పూర్తయ్యేటివి. ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడం ఇదే మొదటిసారి. ప్రజా పాలన అంటే ప్రజలకు అందుబాటులో లేకపోవడమా? ప్రజా పాలన అంటే ప్రజలను రోడ్డు ఎక్కివ్వడమా? విధి లేని పరిస్థితుల్లో రైతులు రోడ్ ఎక్కాల్సి వస్తుంది. రెవెన్యూ అధికారుల్లో చలనం వచ్చినట్టుంది. ఈరోజు ఐదు లారీలు తీసుకువచ్చి తూకం వేస్తామని అన్నారు. మే 31 లోపు కొనుగోలు పూర్తి అవ్వాలి. ఈరోజు మంత్రి కూడా అన్నారు, మాట నిలబెట్టుకోవాలని నేను అంటున్నాను. ఇంకొక్క నాలుగు పంటలు అయిపోతే మనకు కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. మన పంటలకు మద్దతు ధర కల్పించడం గాని, రైతు భీమా గాని, రైతు భరోసా అన్ని ఇస్తారు. యూరియా బస్తా కావాలి అంటే ఆప్ నిర్వహించడం రావాలి కానీ నాకే ఆ ఆప్ ఎలాగో తెలియదు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ యాప్ తీసుకొచ్చినారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సమస్యలన్నీ తెలంగాణలోనే ఉన్నట్టు అనిపిస్తుంది. కాంగ్రెస్ నాయకులు నిరసన ధర్నాలు చేస్తున్నారు అది ఎందుకు చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదు. రైతులు సమస్యల్లో ఉంటే కొనుగోలు కేంద్రాల చుట్టూ ఎమ్మెల్యేలు గానీ, మంత్రులు గాని వెళ్లకుండా పెట్రోల్ ధర పెరిగింది, డీజిల్ ధర పెరిగింది అని అంటున్నారు. అవును పెరిగింది బిజెపికి ఎంత బాధ్యత ఉందో కాంగ్రెస్ కూడా అంతే బాధ్యత ఉంటుంది. దేశంలో పెట్రోల్ ధర అధికంగా ఉన్నవి కేవలం కాంగ్రెస్ పాలిత ప్రాంతాలైన కేరళ తెలంగాణలో మాత్రమే ఉన్నవి మిగతా రాష్ట్రాల్లో ఇంత లేవు. రేవంత్ రెడ్డి సిగ్గుపడాలి. పెట్రోల్ మీద 35%వ్యాట్ ఉంది. డీజిల్ మీద 28 శాతం వ్యాట్ ఉంది. ఇది ఎక్కడ లేదు నార్త్ ఇండియాలో 18 నుండి 19 శాతం ఉంది.

### దొంగే దొంగ అన్నట్టుగా ఉంది కథ

దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు ఉంది పెట్రోల్ డీజిల్ ధరలకు కాంగ్రెస్ ధర్నా చేస్తది వద్దు కొంటలేరని బిజెపి వాళ్లు ధర్నా చేస్తారు. మోడీ రేవంత్ రెడ్డి ఒకరికొకరు పక్కన కూర్చొని బాయ్ బాయ్ అని నవ్వుతారు. రైతుల రోడ్డు ఎక్కకుండా ఉండాలంటే రెవెన్యూ అధికారుల బాధ్యత ఉన్నది అని అన్నారు.

### ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది

ఆటో నడుపుతున్న సోదరులు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ఆటో కార్మికులకు నెలకు 1000 రూపాయలు ఇస్తామని 2 సంవత్సరాలు అవుతుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెట్రోల్ డీజిల్ ధరలతో ఆటో కార్మికుల పరిస్థితి చాలా ఇబ్బందిగా మారింది. నెలకు 1,000 చొప్పున 2 సంవత్సరాల డబ్బులు రెండు లక్షల 20,000 వారికి అందించాలి. ధాన్యం సరఫరా ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకుంటే రోడ్డు పైన వంట వార్పు కార్యక్రమం చేస్తాం. అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, లేదంటే రైతుల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వివిధ హోదాలో ఉన్న బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు...

# అంగన్వాడి కేంద్రాలలో ఉమెన్స్ వీక్‌బిన్యూట్రిషన్ డే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25



జగిత్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు లోనీ రాయికల్ మండలం లోని అల్లీపూర్ గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రాలలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి అధ్యక్షతన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఉమెన్స్ వీక్ ప్రోగ్రాం న్యూట్రిషన్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, రక్తహీనత నుండి తల్లులను, పిల్లలను దూరం చేయాలని తెలిపారు. మంచివి స్థానికంగా లభించే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు అన్ని సీజనల్ వారీగా తీసుకోవాలని చెప్పారు. స్థానికంగా లభ్యమయ్యే పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించడం, ద్వారా మహిళలు, కిశోర బాలికలు, పిల్లల పోషక స్థితిని మెరుగుపరచడం, ప్రోత్సహించడం, తక్కువ ఖర్చు తొ కూడిన పోషకాహార పదార్థాలు ప్రదర్శన ఏర్పాటు చేయడము జరిగింది. జంక్ ఫుడ్ ను నివారించి ఇంటిలో తయారు చేసిన ఆహారం తీసుకోవాలి అనే సందేశంతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి, ఉప సర్పంచ్ గురులింగు వినయ్, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి టీచర్లు శారద, మేఘమాల, రమాదేవి, గంగు, ఏ ఎన్ ఎం జ్యోతి, ఆశ వర్కర్ కే.సుజాత, పి సుజాత, ఎస్ కవిత, ఎన్ లక్ష్మీ, జే రజిత, గర్భిణీలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు, ఎస్ హెచ్ జి సంఘ సభ్యులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# శామ్‌సంగ్‌కు భారత్‌లో 30 ఏళ్ల సేవా ప్రయాణం....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

భారతదేశంలో కస్టమర్ సేవా రంగంలో 30 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న శామ్‌సంగ్, చిన్న సేవా కేంద్రం నుంచి దేశవ్యాప్తంగా విస్తరించిన అతిపెద్ద డిజిటల్ సేవా వ్యవస్థగా ఎదిగిందని ప్రకటించింది. 1996లో ఢిల్లీలో తొలి సర్వీస్ సెంటర్‌తో ప్రారంభమైన ఈ ప్రయాణం, చేతితో రాసే ఫిర్యాదు రిజిస్టర్లు, పేజర్ల నుంచి నేడు ఏఐ ఆధారిత డయాగ్నస్టిక్స్, కనెక్టెడ్ కేర్ సేవల వరకు విస్తరించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3,000కు పైగా సర్వీస్ టచ్‌పాయింట్లు, 12,500కు పైగా ఇంజినీర్లతో శామ్‌సంగ్ సేవలందిస్తోంది. స్మార్ట్ థింగ్స్ ఆధారిత ప్రోయాక్టివ్ కేర్ ద్వారా గృహోపకరణాల్లో లోపాలను ముందుగానే గుర్తించి వినియోగదారులకు సమాచారం అందించే సదుపాయం అందుబాటులో ఉంది. అలాగే వాట్సాప్ సహాయం, రిమోట్ డయాగ్నస్టిక్స్, ఆన్‌లైన్ బుకింగ్, 10 భారతీయ భాషల్లో వాయిస్ సపోర్ట్ వంటి సేవలతో వినియోగదారులకు మరింత చేరువైంది. దోస్త్ సర్వీస్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మంది సర్వీస్ ఇంజినీర్లకు శిక్షణ అందించడంతో పాటు, ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తోంది. కస్టమర్ విశ్వాసాన్ని కేంద్రంగా చేసుకుని సాంకేతికతతో కూడిన వేగవంతమైన, పారదర్శకమైన సేవలందించడం తమ లక్ష్యమని సంస్థ తెలిపింది.



# ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి ని భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు

కుత్బుల్లాపూర్ వార్తమిర్రర్:- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామానికి చెందిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి స్వగ్రామమైన భౌరంపేట్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు మరియు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్పునూరి తులసిరెడ్డి ని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. గ్రామానికి, ప్రాంతానికి తులసిరెడ్డి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిద్దెల యాదిరెడ్డి, పల్పునూరి పద్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి(చింటు),పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి, పల్పునూరి బల్వంత్ రెడ్డి, గుర్రాల శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు మెట్రో స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి...



మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు మెట్రో స్టేషన్ పక్కన ఆదివారం మధ్యాహ్నం ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మధ్యాహ్నం ఒంటి గంటకు ముందు ఓ వ్యక్తి అక్కడ స్పృహ తప్పి పడి ఉన్నాడని సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం అతడిని అంబులెన్స్‌లో కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఫిట్స్, అనారోగ్యం లేదా వడదెబ్బ కారణంగా మృతి జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతుడు యాష్ కలర్ ఫుల్ షర్ట్, యాష్ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. నల్లటి జుట్టు, చిన్న గడ్డం ఉండగా, రెండు కళ్లూ తెరిచి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. స్థానికులను విచారించగా అతడు చెత్త కాగితాలు ఏరుకునే వ్యక్తిగా అప్పుడప్పుడు కనిపించేవాడని, 'యేసు' అని పిలుస్తుండేవారని తెలిపారు. మృతుడి గురించి ఎవరికైనా వివరాలు తెలిసి ఉంటే మాదాపూర్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712663109 లేదా ౹౼ూ 8712663100, ౼ూ× 8712567299 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి గుంజ రేణుక నారాయణ

దేవరకొండ మే 25 వార్త మిర్రర్::తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీమతి గుంజా రేణుక నారాయణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలోగౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూకష్టపడ్డ వారికి పార్టీ ,ప్రభుత్వం గుర్తించిందని, ప్రభుత్వం మీకు మీకు కీలకమైన బాధ్యత అప్పచెప్పిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తెస్తూ, ఆయా వర్గాల ప్రజలని సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు, ఈ అవకాశం సద్వినియోగం చేసుకున్న వాళ్లకు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థాయిలో అవకాశాలు ఉంటాయని చెప్పారు, ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, వైస్ చైర్మన్, అధికారులు పాల్గొన్నారు.

## ఇంధన ధరల పెంపుతో ప్రజలపై అదనపు భారమవుతోంది: జింకల మల్లేష్

### పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 25: దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచడం వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని బీఆర్ఎస్ గ్రేటర్ జనరల్ సెక్రటరీ జింకల మల్లేష్ ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ధరలు పెరగడంతో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74కు చేరిందన్నారు. గత 10 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు ఇంధన ధరలు పెరగడం ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదలను కారణంగా చూపుతూ ఇంధన ధరలను పెంచుతున్న ప్రభుత్వం, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన సందర్భాల్లో మాత్రం ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేదని ప్రశ్నించారు. రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు దిగుమతులు జరిగిన సమయంలో ఆ లాభాలను ప్రజలకు అందించకుండా ఆయిల్ కంపెనీలకే పరిమితం చేశారని విమర్శించారు.

ప్రస్తుతం ఆయిల్ కంపెనీలకు నష్టాలు వస్తున్నాయనే కారణంతో ప్రజలపై అదనపు భారం మోపడం సమంజసం కాదని అన్నారు. ఎన్నికల ముందు ఒక విధంగా, ఎన్నికల తర్వాత మరో విధంగా వ్యవహరించడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న పరిస్థితుల్లో ఇంధన ధరల పెంపు ప్రభావం రవాణా రంగంతో పాటు అన్ని రంగాలపై పడుతుందని, దీని వల్ల ప్రజలపై మరింత ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రోల్‌పై విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని జింకల మల్లేష్ కోరారు.



## సూర్య నగర్ కాలనీ అధ్యక్షుడిగా యాదయ్య

నాగారం,వార్త మిర్రర్, మే 25 : నాగారం డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు ఈ. యాదయ్య, సి.హెచ్.మధు తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాలపై దృష్టి సారిస్తామని రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలను మెరుగుపరుస్తామన్నారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్న కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ మునుగంటి సురేష్, హరికృష్ణల అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాక అధ్యక్షులుగా జమ్మల సహదేవ్, ఉపాధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా లవన్ కుమార్, బాబు, జాయింట్ సెక్రటరీలుగా యాదగిరి, రాజ్ కుమార్, కోశాధికారిగా సాయికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిరణ్, జాయింట్ సెక్రటరీలుగా బాలాజీ, మాలతి, కార్యవర్గ సభ్యులుగా రజనీకుమారి, ప్రమీల, వెంకట్ రెడ్డి లు ఎన్నికయ్యారు.



## ఎన్ ఎఫ్ సి లో ఫిట్ ఇండియా సండే ఆన్ సైకిల్

కాప్రా, వార్త మిర్రర్, మే 25 :

సీఐఎస్ఎఫ్ ఎన్ఎఫ్‌సీ హైదరాబాద్ ఆధ్వర్యంలో 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' 75వ ఎడిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శారీరక దారుఢ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమానికి కమాండెంట్ శ్రీ శంకర రావు బైరెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ హరేంద్ర ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, ఫిట్‌నెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సైక్లింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం దేశాన్ని ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన భారతంగా తీర్చిదిద్దే దిశగా ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావాన్ని ప్రతిబింబించింది.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25

గత వారం రోజులుగా వీస్తున్న వడ గాల్పులకు, వేడికి తట్టుకోలేక వడదెబ్బతో ఆదివారం రోజున వృద్ధురాలు మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల పరిధిలోని రంగపేట లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మానేరు శంకరవ్వ (98) శనివారం రోజు అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులకు వెంటనే గమనించి జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ శంకరవ్వ ఆదివారం మృతి చెందారు. గత నాలుగు రోజులుగా వీస్తున్న వడ గాలుపులకు, వేడికి తట్టుకోలేక వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## రామాజీపేటలో మల్లికార్జున స్వామికి బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం మల్లికార్జున స్వామికి బోనాల పండుగ నిర్వహించారు. ఓగ్గుడోలు చప్పుల మధ్య, ఢమరుక మోతల నడుమ మల్లికార్జున స్వామి నామ స్మరణతో మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, ఊరేగింపుగా బోనాలను తీసుకు వచ్చి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేసి, ఆలయం ముందు మల్లన్న పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివసత్తులు పునకాలతో మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గురు మల్లారెడ్డి, వేల్పుల చిన్న నర్సయ్య, వార్డు సభ్యులు గోనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, ఎటామ్ గంగారెడ్డి యాదవ్, గోనె బుచ్చ న్న యాదవ్, వేల్పుల స్వామి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, వేణు, మ్యకల రాజేష్, మహేష్, రాజం, కమలాకర్, తిరుపతి, భూమయ్య, మహేష్, యువ యాదవ యూత్, సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టాలి

### జిల్లా కలెక్టర్, డీఈవో ఎంఈఓ ఇంటర్ విద్యాశాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలి

### బీసీవై పార్టీ తెలంగాణ

### డా. చిలకల శ్రీనివాస్ యాదవ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 25

పిఎసి మెంబర్ -- బీసీవై పార్టీ తెలంగాణ బిసి వై పార్టీ తెలంగాణ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు విద్యాసంస్థల్లో పెరుగుతున్న అధిక ఫీజుల సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. నేడు పేద మధ్యతరగతి కుటుంబాలు పిల్లల చదువుల కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విద్య అనేది సామాన్య ప్రజలకు భారంగా మారకూడదని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం పేర్కొంది.ఈ సందర్భంగా బీసీవై పార్టీ తెలంగాణ అధినేత బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, విద్య ప్రతి విద్యార్థి హక్కు అని, కానీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ నిబంధనలు, విద్యాశాఖ మార్గదర్శకాలు అమలు కాకపోవడం వల్ల అనేక కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని తెలిపారు.బీసీ వై పార్టీ తెలంగాణ పిఏసి నెంబర్ మెంబెర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, బిల్డింగ్ ఫీజులు, బస్సు ఫీజులు, పుస్తకాల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. సాధారణ ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరారు.డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్లు, డిఇఓ ఎంఈఓ , ఇంటర్ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి మృతికి బహుజన సేన నేతల ప్రగాఢ సంతాపం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 25

బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ మాతృమూర్తి ఈ నెల 23వ తేదీన ఉదయం 7 గంటల 45 నిమిషాలకు పరమపదించడం పట్ల బహుజన సేన నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బహుజన సేన అధ్యక్షులు డాక్టర్ కదిరే కృష్ణ హైకోర్టు అడ్వకేట్ బీసీ ఫ్రంట్ అధ్యక్షులు వాసుకే యాదవ్, అంబటి వెంకన్న, ప్రముఖ కవి రచయిత సాగర్ ఏకలవ్య, బహుజన సేన నాయకులు సాయి తదితరులు బొంగు ప్రసాద్ గౌడ్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాతృమూర్తి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు సామాజిక, రాజకీయ నాయకులు పాల్గొని మృతురాలికి ఘన నివాళులు అర్పించారు..



## మాస్టర్ జీ వంటి మహనీయుడిని ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకరం: పీవీ రమణ

### డైమండ్ జూబ్లీ ఉత్సవాల సన్నాహక సమావేశంలో డిమాండ్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 25 : ప్రముఖ ప్రజా గాయకుడు, రచయిత, కవి, సామాజిక చైతన్యకర్త మాస్టర్ జీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న డైమండ్ జూబ్లీ ఉత్సవాల సన్నాహక సమావేశం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ సామాజిక నాయకులు, రచయితలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.జేబీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాస్టర్ జీ సామాజిక ఉద్యమాలకు, అంబేద్కర్ భావజాల ప్రచారానికి చేసిన సేవలు విశేషమని ఆయన కొనియాడారు. అంబేద్కర్ తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాస్టర్ జీ తన జీవితాన్నే అంకితం చేశారని పీవీ రమణ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మారుమోగిన "అందుకో దండాలు బాబా అంబేద్కర్" గీతం కోట్లాది ప్రజల్లో చైతన్యాన్ని నింపిందని తెలిపారు. అంతేకాకుండా ఆయన రచించిన అనేక పాటలు, కవితలు, ప్రజా గేయాలు సమాజంలోని అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని పెంపొందించాయని అన్నారు.మాస్టర్ జీ కేవలం గాయకుడు మాత్రమే కాకుండా గొప్ప రచయిత, కవి, దర్శకుడు, ప్రజా కళాకారుడు, ఉద్యమకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఆయనకు విశేష గుర్తింపు ఉందని తెలిపారు. సమాజం, రాష్ట్రం, దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మాస్టర్ జీ వంటి మహనీయుడిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు తగిన స్థాయిలో గౌరవించకపోవడం విచారకరమని పీవీ రమణ ఆవేదన వ్యక్తం చేశారు.మాస్టర్ జీకి ప్రభుత్వాలు వెంటనే ప్రతిభా పురస్కారాలు, గౌరవ సన్మానాలు, పరిశోధనాత్మక గుర్తింపులు, నివాస స్థలం, గృహ సౌకర్యం వంటి గౌరవాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన కళాకారులను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో భరత్ భూషణ్ (×మా రైల్వేస్), నారగోని, భీమ్ రావు, గొల్లపల్లి దయానంద్, నల్ల సూర్యప్రకాశ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పి. రవీంద్ర, ప్రముఖ న్యాయవాది సుదర్శన్, స్కైలాబ్ కుల వివక్ష పోరాట సమితి ప్రతినిధులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్నవారు మాస్టర్ జీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత ప్రతిభా పురస్కారాలు అందించి సముచిత గౌరవం కల్పించాలని ఏకగ్రీవంగా కోరారు.

## అంగన్వాడీ లో సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 25 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో నీ అంగన్వాడి కేంద్రం 2 లో మహిళలకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన నిర్వహించారు. పోషకాహార పదార్థాలు, చిరుధాన్యాలు ఆరోగ్యంగా ఉండటానికి కావాల్సిన వాటి గురించి అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగు రాజగంగు- అంజయ్య, ఉప సర్పంచ్ తునికి రంజిత్ కుమార్, కార్యదర్శి రాజేష్, వార్డు సభ్యులు, కారోబార్ రమేష్, అంగన్వాడీ టీచర్లు అనురాధ, లలిత, సుజాత, ఆశా కార్యకర్తలు రజిత, సత్యవతి, ఆయమ్మలు బుచ్చమ్మ, శంకరవ్వ, లక్ష్మి గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# తార్నాకలో రెహంష్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రారంభోత్సవం ఘనంగా



కార్యక్రమానికి హాజరైన సినీనటి ప్రణీత, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మోతే శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 25: తార్నాకలో రెహంష్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ నటి ప్రణిత జ్యోతి ప్రజ్వలన చేసి కళాశాలను ప్రారంభించారు.కళాశాల ఛైర్మన్ మహేందర్ మరియు ఆయన సతీమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అంబర్‌పేట్ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్, మోతే శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆధునిక విద్యా విధానాలతో యువతకు మెరుగైన భవిష్యత్తును అందించడంలో ఇలాంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర ఆహ్వానితులు పాల్గొన్నారు.